


రచన : "శ్రీ భార్గవ"

'ఉండండి! మీ కోసం చక్కెర వేసి పాలుతోడు పెట్టాను! అది మీకు ఎంతో ఇష్టం కదూ!' అంటూ సావిత్రి లేచి పోయింది!

ఆమె వెళ్ళిన వేపు చూస్తూ నాగరాజు భారంగా నిట్టూర్చాడు.

సావిత్రి పెరుగు తెచ్చి అన్నంలో వేస్తూండి పోయింది. నాగరాజుకు ఆమె వేపుకు చూసే ధైర్యం లేక పోయింది. ఏదో తప్పు చేసినవాడు, పశ్చాత్తాపంలో కొట్టుకులాడుతున్నట్లుగా, తలవంచుకుని అన్నం కలుపుతున్నాడు నాగరాజు!

'ఏంటోలెండి! మీరెందుకంతగా బాధపడుతారు? నా ఈడుకు చాలా మందికి పెండ్లి కాలేదు! వాళ్ళను చూసి, కొత్తలో అదృష్టవంతురాలనని మురిసిపోయాను! ఇన్నాళ్ళకు ఆ అదృష్టం గూర్చి చింతించడానికే భయంగావుంది. మనస్సులో ఊహించుకునేందుకయినా సాహసము చిక్కలేదు!'

'సావిత్రీ!' నాగరాజు తల ఎత్తాడు! అతని కండ్లు మసగ మసగ్గా ఉన్నాయి!

సావిత్రి అతన్ని గమనించకండా తన ధోరణి సాగించింది. 'నాకు తెలుసునండీ! మీకు ఇల్లా చెబుతూ ఇంకా ఎక్కువ బాధ కలిగిస్తున్నానని! మరేం చేయను? హృదయంలో ఇంత కాలమూ పేరుకుపోయిన బరువు ఇప్పుడయినా దించుకోక పోతే, అది పగిలి పోదూ? చెప్పుకునేందుకు మీకన్నా నమ్మకమయిన తావు నాకెక్కడ ఉంది? ఎవళ్ళతో చెప్పి బాధోపశమనం పొందాలి? మీకు చెపితే మీరు ఎక్కువగా బాధ పడతారు! వాళ్ళతో చెబితే ఎగతాళీ, హేళనా అలుసుదనం- ఇన్ని వస్తాయి ప్రతిఫల రూపంతో! ఇవి ఎక్కడ మోయనండీ?' సావిత్రి దీపం నీడకు తల తిప్పి కండ్లు తుడుచుకుంది. బొంగురు పోయిన కంఠంతో మౌనంగా ఉండిపోయింది!

నాగరాజు అన్నం కేసి చూస్తూ, నోట్లోకి అది పోవాల్సిన విధం మరచి పోయాడు!

'ఊఁ ఇప్పుడే మొదలెట్టాను! మీరు భోంచేయండి 'సావిత్రి అదృష్టవంతురాలు, హుందా అయిన సంసారంలో పడ్డది!' అంటూ అందరూ ఎంతో సంతోషించారు. ఇవాళ నా అదృష్ట రేఖ ఎందుకు అదృశ్యమయిందో ఎవళ్లూ చెప్పలేరు! మీరు తినండి!'

'ఇంక తినలేను సావిత్రీ'

'నిజమే! తినలేక పోవడమూ సహజమే! నాగొడవలతో కడుపు నిండుక పోయింది! ఇక ఆకలికనిపిస్తుందా? కొంచెం తినండి దయచేసి! మళ్ళా ఎన్నాళ్ళకిల్లాంటి క్షణికమైన అదృష్టం వస్తుందో చెప్పలేను! ఈ వచ్చిన దాన్నే సక్రమంగా వినియోగించుకోలేక అన్ని విధాలా నిర్భాగ్యురాలి నయ్యాను!'

'ఊహూఁ లాభం లేదులే సావిత్రీ.' అంటూ నాగరాజు కంచంలో చేతులు కడుక్కున్నాడు.

సావిత్రి కండ్లు ఘట్టిగా మూసుకుంది. దీపం వెలుగులో, ఎఱ్ఱటి చెక్కిళ్ళ మీద రెండు కన్నీటి బిందువులు సన్నగా జారి పోవడం నాగరాజు చూస్తూనే ఉన్నాడు. తన కర్కశ హృదయం కదలినా, కదలక పోయినా, కరకు చేతులతో మృదువుగా తుడవడం ఎంతేనా అవసరం అన్న విషయం అప్పుడు నాగరాజు మరచిపోయాడు. ఈ సంగతి, అదృశ్యం అదృశ్యం అయిపోయాక జ్ఞాపకం వస్తే కండ్లు మూసుకుంటాడేమో తెలియదు!

ఏకాంత పఠనానికి



కొక్కోక శాస్త్రం: వశీకరణము, వివిధరతి భంగిమలు, అత్యంత ఉపయుక్తమైన అనేక ఇతర వ్యాసాలతో, ఇదివరకెన్నడూ మీరు చదివి ఉండని విషయాలతో నిండి వుంది.

పడకగది చిత్రాలు: స్త్రీత్వంలోని సౌందర్యాన్ని వివిధ భంగిమల్లో చూడదలచుకుంటే, 50 ఫోటోల సెట్టుకు నేడే ఆర్డర్ చేయండి.

పై రెండూ కలిపి రూ. 6.

H. H. STORES (A. M.)
Post Box 5I, Meerut U. P.

'హూఁ చేతులు కడుక్కున్నారు! మరిలేవండి! మరెప్పుడూ ఇలాటి కష్టం కలిగించను లెండి!" అంటూ "దీనివల్ల మంచి జరగడం అల్లా ఉంచి చెడ్డజరుగుతూంది. చేతులు తుడుచుకోండి!" అన్నది. సావిత్రి పమిట చెంగు అందించింది. ఆ చేతులు తుడుచుకునేందుకు గావంచా అందించాల్సిన సావిత్రి, పమిట చెంగు ఎందువల్ల అందించిందో అర్థంగాక అనుత చేతులను చప్పున తుడుచుకున్నాడు.

అచంచలంగా అతడు చేస్తున్న పని చూస్తూ, "మన పెండ్లినాడు ఇల్లాగే అగ్నిహోత్రం చుట్టూ కొంగుముళ్ళతో తిరిగాము. ఎప్పుడూ విడిపోమని బాసలు చేసుకున్నాము. ఆవేళ అర్థం తెలీనప్పుడు

భర్తతో చెట్టుకిందనయినా, అడవిలోనయినా సంతోషంగా ఉంటానని పెద్దల ఎదుట అగ్ని సాక్షిగా ప్రమాణం చేయించారు. ఆనాటి ప్రమాణం విస్మరించడం జరిగింది. నాకవి జ్ఞాపకం ఉన్నాయి. దినమ్మూ ఈ కొంగుతో తుడుచుకోల్సిన మీరు దూరంగా ఎందుకు వెళ్లారు?" అనుకుంది మనస్సులో సావిత్రి!

నాగరాజు గదిలోకి నడిచాడు! చీదరించుకొన్నా వదలక వెంబడించే పెంపుడు జంతువులా సావిత్రి దూరంగా అతన్ని అనుసరించింది.

నాగరాజు మంచంమీద కూర్చొని సావిత్రి కేసి చూసాడు! వక్కపొడి అతని చేతుల్లో ఓ యింత పెట్టి ఆకులకు సున్నంరాసి చీలుస్తూ కూర్చొంది సావిత్రి! నాగరాజు, మౌనంగా తాంబూలసేవలో ఉండిపోయాడు. కానీ, సావిత్రి భోంచేయలేదన్న విషయం జ్ఞాపకం తెచ్చుకుని "వెళ్ళిభోంచేసిరా సావిత్రీ! ఇప్పుడు నా తాంబూలానికేమి తొందర వచ్చింది?' అంటూ చెప్పలేదు! సావిత్రి బహుశా ఆ విషయం మరచిపోయి ఆకుమడతలు ఒకొటొకటిగా అందిస్తూ కూర్చుంది.

"రాజా! ఇంకా ఇక్కడ ఉన్నావేం? పదిగంటలు కా లేదూ? బండిపోయిన తరువాత ఏంచేస్తావు?" అంటూ ఓరగా లాగిన తలుపు చెక్కల అవతలనుండి తండ్రి కంఠం వినిపించింది.

"ఆఁ అయిపోయింది నాన్నా, వచ్చేస్తున్నాను!" అంటూ కంగారుగా మంచం మీదనుండి పైకి లేచి తలుపు దగ్గరకు వచ్చాడు నాగరాజు!

"సూట్ కేసు సర్దావా సావిత్రీ!"

"ఆఁ"

స్లిప్పర్లు టకటక లాడించుకుంటూ, నాజూగ్గా కర్రపొడుస్తూ ముసలాయన వెళ్ళిపోయాడు.

సూట్ కేసు చేతుల్లోకి తీసుకుంటూ, "మరి వెళ్ళి వస్తాను సావిత్రీ! ఉత్తరం మటుకు రాయి!" అంటూ నాగరాజు కాలు సాగించాడు! సావిత్రి అతన్ని అనుసరించింది.

"మళ్లా ఎప్పుడొస్తావు అన్నయ్యా" హాల్లో కుర్చీలోంచి లేస్తూ నిర్మల అంది!

"శెలవలు అంతగా దొరకవు నిర్మలా, ఎప్పుడు రావడమో చెప్పడం కష్టం!"

"హుఁ టైం అయిపోతుంది రాజా" అంటూ మళ్ళీ రంగనాథం హెచ్చరించాడు!

ఒక్కసారి వెనక్కు తిరిగి, దీనంగా కండ్లు పెట్టుకుని నుంచున్న సావిత్రి వేపు చూశాడు నాగరాజు! డ్రైవరు వచ్చి చేతిలోని సూట్ కేసుఅందుకుపోయాడు!

'అన్నయ్యను పంపించేందుకు నీవూ స్టేషన్ దాకా వస్తావా నిర్మలా!" అంటూ జగన్నాథం నిర్మలకండ్లల్లోకి చూసాడు.

"వదిన్ను తీసుక వెళ్లు నాన్నా!"

రంగనాథం కండ్ల చివళ్ళలోంచి నిశితంగా చూస్తూ, 'నీ విషయం చెప్పు నిర్మలా! వదిన ఇంకా అన్నం తిన లేదు! ఎట్లావస్తుంది పాపం! వెళ్ళి అన్నం తిను సావిత్రీ.' అన్నాడు.

ప్రక్కనే దృఢంగా ఉన్న స్తంభాన్ని పట్టుకుని నుంచుంది సావిత్రి!

కారులో ఒకరొకరే ఎక్కవలసిన వాళ్ళు ఎక్కారు. డ్రైవరు బూరా ఊది బ్రేకును వత్తాడు. క్షణాలో అంద రితో అదృశ్యం అయి దుమ్ము మాత్రం వదలి పెట్టిన కారు జాడలు చూస్తూ నిట్టూర్పు విడిచిపెట్టింది సావిత్రి!

మేడమీదనుండి దిగివచ్చి, "నాగ రాజు వెళ్ళాడా?" అంటూ సావిత్రి వేపు చూసాడు రాధాకృష్ణ! రెండు నిముషాలు మౌనంతో గడిపి "ఊ" అంది సావిత్రి.

రాధాకృష్ణ విడిచిన నిట్టూర్పుగాల్లో కలిసిపోయినా సావిత్రి వినలేదు!

సావిత్రి పడగదిలోకి వెళ్ళి తలుపులు బిగించుకుంది! పరుపుమీదకు వ్రాలిపోయి కండ్లు మూసుకుంది. ఇవాళ ఎంతయినా చెప్పేయాలనుకుంది. 'నన్ను మీ వెంట తీసుక వెళ్ళండి! ఇక్కడ నిభాయించలేక పోతున్నాను' అంటూ ఏమేమో చెప్పింది. ఈ అర్థం ఏరుకున్నాడో లేదో సావిత్రి తెలుసుకోలేక పోయింది.

పరామర్శకు వచ్చిన స్నేహితురాలు అన్నమాటలు చెవుల్లో ఇంకా గింగురు మంటున్నాయి!

"చూడండి! ఇక్కడ ఉన్నందువల్ల ఉమాదేవి వచ్చినప్పుడు, "భర్తను రాజ మండ్రి తరిమి, అత్తగారింట్లో ఎవళ్ళతో కాపురం చేస్తున్నావే సావిత్రీ!' అంటూ అడిగిపోయింది. దీనికేమి సమాధానం ఇవ్వమంటారో చెప్పి పోండి' అని నిల వేసి అడగాలనుకుంది. ఎందువల్లనో అల్లా అడగలేక అతడు వెళ్ళిన తరువాత జ్ఞాప కం తెచ్చుని, కన్నులనిండా తిరిగిన నీళ్ళనుపమిట చెంగుతుడుచుకుందా మె!

బయట గేటుతీసిన శబ్దమూ, కారు వచ్చినిలచిన సవ్వడీ అవుతున్నాయి! "బహుశా ఆయన సంతోషంగా, దూరా లకు ఎగిరిపోతున్నాడు! ఇల్లా వెళ్ళడము, వీళ్ళకేకాకుండా ఆయనకూ ఇష్టమా!' అని ఎడతెగని ప్రశ్న ప్రశ్నించుకుని లేచి కూర్చుంది సావిత్రి!

## 2

'వదినా! ఇల్లా ఓ మాటు వచ్చిపో' హాల్లోంచి నిర్మల కేక వేస్తోంది!

ఆ కేకతో ఆలోచనతో సతమవు తున్న సావిత్రి ఉలిక్కి పడింది!

నిర్మల మళ్ళా మరో కేకవేసింది.

"ఎందుకమ్మా పిలిచావూ!" అంటూ సావిత్రి హాల్లోకి వచ్చి నిలచింది.

"నీకు నచ్చిన రంగులో నీవూ రెండు చీరెలు ఏరుకోవదినా!' అంది నిర్మల తండ్రి ముఖంలోకి చూస్తూ!

"అవును సావిత్రీ!" అంటూ రంగ నాథం సావిత్రి వేపుకు తిరిగాడు!

"ఇప్పుడెందుకండీ? నాకు చాలనే ఉన్నాయి!" సావిత్రి స్వరం మృదువుగా ఉన్నా నిశ్చయం సూచిస్తోంది.

రంగనాథం చిరునవ్వుతో అన్నాడు, "ఎన్ని ఉన్నా చీరెలు కరువవుతాయా? తొరగా తీసుకోమ్మా!"

సావిత్రి రెండు మూడు నిముషాలు నిశ్శబ్దంగా ఉండిపోయింది. నిర్మలతొందర రింపు ఎక్కువయింది. తప్పని సరికావడం వల్ల ఏదో ఒక చీరె తీసుకుంది సావిత్రి.

రంగనాథం చిరునవ్వుతో బయటకు వెళ్ళిపోయినాడు.

"ఏం వదినా క్రమేణా అన్నిటిమీదా మోజు తగ్గిపోతూంది!"

"మోజు తగ్గడం లేదు వదినా! ఉత్కంఠం అవుతూంది! కానీ సొంతం చేసుకునే దగ్గర ఎక్కడలేని అవాంతరాలు సుడిగాలుల్లా వచ్చి దూరాలకు ఎగరవేసుక పోతున్నాయి! ఏం చేయమంటావు?"

"నీ వ్యంగ్యం అర్థం కావడం లేదు వదినా!"

చదువుతున్న పుస్తకం మూసి, "నీకు వ్యంగ్యం అర్థం చేసుకునే శక్తి—మీనాన్నకు మన స్తత్వం బోధపరచుకునే శక్తి లేదులే నిర్మలా! బోనులో పెట్టిన చిలక్కు, 'ద్రాక్షఇచ్చాను, పనసతొనలు ఇస్తున్నాను, మామిడిపండు ముక్కలు పెట్టాను' అంటే ఉపయోగం లేదు! అన్నిటికన్నా ముఖ్యం, విలువయిన స్వేచ్ఛ గోల్పోవడమూ, ఉండాల్సిన తావులో లేకపోయి మన్నులూ మిన్నులూ కలుసుకున్న చోట్లకు విసరి వేయ బడ్డమూ క్రుంగతీస్తున్న విషయం మరచిపోతే అర్థంగానే కాదు! అంతే అంటావా సావిత్రీ!" అంటూ రాధాకృష్ణ సావిత్రి వేపునుండే చూపులు నిర్మల మీదకు జరిపాడు!

సావిత్రి పేలవంగా నవ్వింది. నిర్మల నిర్వికారంగా విచిత్రమైన శిల్పం చూస్తున్న కళా హృదయం లేనిదాని మల్లే చూస్తుండి పోయింది.

"బహుశా రేపు జరగబోయే విందుకు మీ అన్నయ్యకు కబురు ఉండదనుకుంటాను!" అంటూ నిశితంగా నిర్మల వేపు చూసాడు రాధాకృష్ణ!

సావిత్రి ఆశ్చర్యంగా అతని వేపు చూసింది!

"ఏమో టైం లేదంటూ వెళ్లాడు నాన్న! నేనేం చెప్పేది?"

"ఎందువల్ల? ఇంతమందికి తన ప్రమోషన్ వల్ల కలిగిన సంతోషాన్ని విందుల రూపంలో పంచిపెడుతూ మీ అన్నయ్యకు తెలుపక పోవడం నిర్మలా?"

"మానసిక శాస్త్రమ్మీద నేనేమీ పరిశోధనలు సాగించడం లేదండీ?"

"పోనీలెండి! దానికీ కాస్త ఉండాల్లే నిర్మలా! అందులో నీలాంటి తొందర మనిషికి మరీ పద్మవ్యూహం అవుతుంది!" రాధాకృష్ణ పకపకా నవ్వాడు!

సావిత్రి సన్నగా నవ్వుకుంటూ గదిలోకి పోయింది.

"మీనాన్న ఎట్లా అయినా గెజిటెడ్ ఆఫీసరు అయిపోయాడు. ఎన్ జీవో అయిన అన్నయ్యకు పాతికో, పరకో పంపుతూ సావిత్రిని అక్కడికే పంపితే ఎంత బావుండు నిర్మలా? నీవయినా మీ నాన్నకు ముదిమిలో వదులయిన మరలు బిగించకూడదూ? సాయం నేను చేస్తాను! పాపం ఆ అమ్మాయిని చూసినప్పుడల్లా జాలికలుగుతుంది. మీఅన్నయ్యవొర్తి..."

"అనండి! ఏమేనా అంటారు! నాన్నకు మీరే ఎందుకు సలహాలు ఇవ్వరాదూ? ఇంత అనగలవాళ్ళు ఆ కొంచెం చేసి, చెప్పగలవాడు చేయనూ గలడని ఎందుకు నిరూపించరూ?"

"అది చాలా సులభమే నిర్మలా! మీ నాన్న తెలివిలేనివాడూ కాదు, తెలివిగల్ల వాడని అందామా నాకేమీ ఇష్టం కలగడం లేదు! ఇవి రెండూ కాక మూడో

తరగతి తండా ఉంటాయి తెలుసా! వీళ్ళను గురించి రకరకాలుగా ఎందరో కవులు కీర్తించారు! ఆ కీర్తి గానం వింటూ తగుదునమ్మా అని నేనుపయోగం చేయబోతే విజయం సాధింప గలనా? నీవయితే సరి ఉద్దీ! ఆయనకూతురే నీవు! నీవు చెప్పిచూస్తే...మీనాన్న మనసు మారితే......సావిత్రి అదృష్టం చిక్క బడితే...మీ అన్నయ్య రొట్టె నేతిలో విరగ కుండా పడితే......ఈ 'తే'లు చూస్తూ నేను సంతోషింప గలను!"

నిర్మల అంత కోపంలోనూ, నవ్వాక మూతి బిగించుకుని ఉండలేక ఫక్కున నవ్వింది!

రంగనాథం గబగబా అక్కడకు వచ్చి, 'నీకు ఇన్విటేషన్ కార్డులు ఇవ్వడం మరచిపోయాను! మీ ఫ్రెండ్సుకు ఇచ్చుకో!' అంటూ ఓ కార్డులకట్ట అందించాడు! రాధాకృష్ణ చిరునవ్వుతో అందుకున్నాడు!

"అన్నయ్యకు టెలిగ్రామ్ ఇవ్వు నాన్నా! ఈ సరదాలో ఆయన లేక పోవడంతో వదినె చిన్నబోతుంది! మీకూ అంత బావుండదుగా!"

"వాడి కెక్కడ తీర్తుందమ్మా! చీటికి మాటికి శలవులు పెడుతుంటే పెర్సనల్ రిజిస్టర్ ఒకటో తరగతి వాడి లెఖ్ఖల పుస్తకంలా అవుతుంది! సావిత్రిని తీసుక వెళితే చాలదని ఏడుస్తాడు! నిజమూ అంతే! చాలదు! గుమాస్తాలకు ప్రభుత్వం పెళ్లాం బిడ్డలు లేదనుకుంటుంది! భావి గుమస్తాల విచారం వాళ్ళకు లేదు!"

"అంత తెలుసుకున్నవారు, పాతిక రూపాయలు పంపిస్తే సరిపోతుందిగా" అని వాళ్లిద్దరులో ఎవరూ అడగలేదు!

రంగనాథం కత్తి పోట్లు తేలిగ్గా పొడుస్తూ వెళ్ళిపోయాడు.

"నిర్మలా!"—

నిర్మల రాధాకృష్ణ ముఖంలోకి నిదానించి చూసింది. ఏదో చెప్పాలనుకుని వెంటనే అణచుకుని మేడమీదకు వెళ్ళిపోయాడు రాధాకృష్ణ!

నిర్మల అర్థం చేసుకోలేక అల్లాగే నుంచుండి పోయింది.

## 3

"బావా!

"ఎందుకూ పనికిరాని అన్నదమ్ముల యుద్ధాలు చరిత్రనిండా ఉన్నాయి! రాజ్యం కోసం ధ్వంసం అయిన వీళ్ళ వీరోచితోదంతాలు మార్కుల కోసం చదవడమూ, హరికథల్లా చెప్పించుకుని కండ్లు తుడుచునే ఘట్టాలూ, దైనందిన జీవితాల్లో చూస్తూనే ఉన్నాము! పోట్లాటలు అన్నదమ్ములకే కాకుండా తండ్రీ, కొడుకులకూ ఉన్నాయి! కారణాలు మినహాయించితే, పురాణం నిండుకునేట్లు చాలా పేజీలలో భక్తుడు పాత్ర, కొడుకూ, శత్రువు పాత్ర తండ్రీ, పుచ్చుకున్నవిషయం తేలుతుంది! ఇల్లా ఎందువల్ల జరపబడ్డదా అని నేను చాలా రోజులనుండీ ఆలోచించాను! ఇవాళ కారణం అవగతమైంది.

"ఈ సందర్భంలో ఓ విషయం చెబుతాను. మా ఊళ్లో ఉన్న ఓ కుటుంబానికి అర ఎకరా మాగాణి ఉండేది.

అది వెయ్యి రూపాయల దాకా కలుసుతుంది. దాన్ని కుదువ ఉంచి ఐదారొందలు తీసుకరావడమూ—ఒకడు పెండ్లాడి కూర్చోడమూ—అందరూ రెక్కలు విరుచుకుని చాకిరిచేసి అప్పుతీర్చుకోడమూ జరిగేది. మళ్లీ అప్పు తేవడమూ రెండోవాడు చేసుకోడమూ జరిగేది. వాళ్ళ అన్యోన్య స్నేహం చాలామందికి ఆశ్చర్యంగా ఉంది. మొత్తంమీద పెద్ద వాళ్ళకు నలుగురకూ సంసారాలు అమరాయి! పిల్లా మేకలతో ఇళ్ళు కలకల్లాడేవి. ఐదోవాడు చిచంద్రీ, లాంటివాడు. అప్పుడప్పుడు మునిసిపల్ దీపాల దగ్గిర ఏదో చదువుతూండేవాడు.

"అమాంతంగా, ఎప్పుడో పడ్డ నిప్పురవ్వతో రాజిరాజి ఒక్కసారి మండుకపోవడం చూసి ముక్కుమీద వేలితో, మొద్దయిన మెదడుతో నుంచుండి పోయి చూస్తున్నట్లు, తమ్ముకు హిందీ పరీక్షలు గబగబా పాసు చేసుకపోవడం చూస్తూ వాళ్ళు నలుగురు అన్నదమ్ములూ వితాకు పడిపోయారు!

"మట్టి తట్టల మోతలో మొద్దు బారిపోవాల్సిన మేధస్సులోంచి సరస్వతీ దేవి వీణా స్వనం విని ముగ్ధులు గావడంపోయి వాళ్లు క్రోధోన్మత్తులు కాసాగారు.

"ఇక్కడినుండే కథ ప్రారంభం అవుతుంది. పూర్వరంగంలో ప్రేమచిలుకుతూంటే, ఉత్తర రంగంలో ఆ అసూయా క్రోధాలు ఇనుపగజ్జెలతో నర్తించేవి! తమతో పాటు తట్టలు మోయాల్సిన వాడు, కేపు కుర్చీలో కూర్చొని, తెల్లటి గుడ్డలు కట్టుకొని—గౌరవం పొందడం ఊహించి సహించ లేక పోయారు!

"నిజానికి ఆ అబ్బాయి చదువుకోసం వాళ్ళు కానీ ఖర్చు చేయలేదు! పైగా అతనే వాళ్ళకు సంపాదించి ఇచ్చేవాడు! ఇది ఇక్కడితో ముగిస్తాను! ఫలితం నీవే ఊహించుకో! నేను ఫలితం చెప్పడం వల్ల నీ భావాలకు అరికట్టి నట్లవుతుంది! నీళ్ళు ఊరాల్సిన చలమ గుండాల్లో నిండాకు నీళ్ళు తెచ్చి గుమ్మరించడం తెలివైన పని కాదనుకుంటాను!

"బహుశా అంతకుంది ఉన్నత పదాల్లో ఉన్న స్నేహితులకు; "గుమాస్తాగా ఉన్న నిన్ను పరిచయం చేయడం న్యాయంగా భావించినందువల్లనే నీకు కబురు చేయలేదనుకుంటాను! మొన్న ఎంత పెద్ద విందు జరిగిందనుకున్నావ్? కండ్లతో చూడాల్సిన దాన్ని కాగితమ్మీద రాయడము సహజమైన వస్తువిలువకు లోపం జరుగుతుంది! ధారాళంగా వెయ్యి రూపాయలు ఖర్చు చేసినట్లు విన్నాను! ఇహ ఊహించుకో విందు హుందాతనం!

"ఖర్చుచేయడం నేను నిరసించను! అవసరమూ నాకు లేదు! గుత్తెరిగి ఖర్చు చేయాలనుకుంటాను! ఆయన టూత్ పేస్టుతో పండ్లుతోముకుంటూ, పాకెట్ అణా వెల చేసే పండ్లపొడుం నీకు ఇవ్వకుండా, పొయ్యిలో బూడిద తోనో, బొగ్గుపొడికి ఉప్పు కలుపుకునో ఉపయోగించుకోమంటే ఎల్లావుంటుంది? ఖర్చు విలువఇక్కడే అవసరం. దేవుడాస్థానంలో ఉన్నా ఏవగించుకోకుండా మానవ విలువ చావని వాడుండడు! క్రోధంతో కండ్లు తెరువకుండా ఉండడు! ప్రతీకారపు హస్తం విసరకుండా ఉండడు. బహుశా ఇదంతా నా ఊహ కావచ్చు

"ప్రాణీయ సావిత్రికి ఉత్తరాలు రాస్తున్నావా? అంత తీరిక ఉండదనుకుంటాను. నీ అమూల్యకాలం యావత్తూ ఆఫీసు ఫైళ్లకు అప్పజెప్పి, నాలుగు రాళ్లతో తృప్తి పడితే, నిన్ను నమ్ముకుని, నీ కోసం ఎదురుచూస్తూ నిట్టూర్పులతో బరువుగా కాలం గడుపుతున్న సావిత్రికి ఏమి సమాధానం చెబుతావు బావా?

"నీ కెక్కడ చెల్లెలు — నీ వెంపుకు వస్త్రాలని పుచ్చుకున్నావ్" అంటూ నన్ను అడుగుతావు! మనస్సులు చంచలాలు. దోహదం లేని లతలు నేలకరుస్తాయి; అన్న విషయం జ్ఞాపకం చేస్తున్నాను!—"

నాగరాజు ఉత్తరం అంతా చదివి దీర్ఘంగా నిట్టూర్చాడు! రాధాకృష్ణ ఊహించి నీవు నా మీద కోపడతావు అంటూ రాసిన విషయాలు చదివే కోప పడలేదు! కోపించే శక్తి హరింపబడ్డట్లు అచేతనంగా కూర్చుండిపోయాడు అతడు!

గదిలోని వెలుగులు మసగ చీకట్లో కలిసిపోయాయి! వీధిలో వెలిగిన దీపాల తాలూకు వెలుగులు కిటికీలోంచి అతని ముఖమ్మీదకు వచ్చిపడి వికృతం చేస్తున్నాయి! చలనం లేకుండా ఎంతసేపు కూర్చున్నాడో అతను ఊహించుకోలేదు!

గబగబా పైకి లేచి వీధిలోకి వచ్చేశాడు. గదికి తాళం వేయాలన్న విషయం తట్టలేదు. తట్టినా వేసే ఓపిక ఉండక పోవచ్చు!

ఆ ఉత్తరం ఏదో క్రొత్తలోకానికి తీసుక వెళుతూంది. అప్పుడు వెనక్కు తిరిగిచూసే శక్తి లేదు! క్రూరమృగం వెంటాడుతున్నట్లు పరుగు తీశాడు!

పార్కులోనుంచి సంగీతం వినిపిస్తూంది! రకరకాలయిన వ్యక్తులు అక్కడ చేరి కాలం వెచ్చబెడుతున్నారు. అక్కడికి వెళ్ళి నాగరాజు కూర్చుండి పోయాడు. వాళ్లు తమ కాలాన్ని ఎల్లా గడుపుతూందీ అతనికి అర్థం కాలేదు! అందరి ముఖం మీదా కాస్తో కూస్తో సంతోషం అవుపడుతూంది. నిజానికి వాళ్ళంతా సంతోష జీవులో కాదో నిశ్చయించుకోలేక పోయాడు. తన గుండెలనిండా మాత్రం విచారం వ్యాపించి, దాని తాలూకు దుఃఖం కండ్లకు ఎగతడుతూంది. నాగరాజు వాళ్లు సంతోషజీవులని నమ్మలేక, కడుపులో దుఃఖం పెట్టుకుని పెదాలమీద చిరునవ్వును తెచ్చుకున్నారనీ, కదలించిచూస్తే కావాల్సినంత దుఃఖరాసులు ఆకాశమంత ఎత్తున పడతాయనీ అనుకున్నాడు.

రేడియో శ్రోతలకు అభినందనాలు అర్పిస్తుంది. అంటే ఇహ దయచేయుమన్న మాట.

సావిత్రి మాటలో అర్థం, రాధాకృష్ణ ఉత్తరం వచ్చిన తరువాత బోధపడుతూంది...

మనిషికి కావాల్సింది తిండీ బట్టా అని చెబుతారు. సావిత్రికి అవ్వి తక్కువ లేవు. ఎందుకంత బాధపడుతూంది? అవి దొరుకుతున్నాయంటే ఒక మెట్టు పైగా వెళతాడు కాబోలు! అక్కడ మరోరకం క్రొత్త కోరికలు, వర్షాకాలంలో మరుసటి ఉదయానికి పచ్చగా నిగనిగలాడుతూ, గాలికి ఊగుతూ పుట్టినగడ్డి మొక్కల్లా ఉదయిస్తాయి. వింత వింత ఊహాలతో మహత్తరమైన సాధనం అప్రయత్నంగా తయారవుతుంది. తిండీ

బట్టా లేకపోయినప్పటికీ, ధ్యానం వాటి మీద ఉండిపోతుందేమో, కోరికలు లావు. క్షుత్పిపాసలు గాఢంగా వ్యాపించి వాటిని అణచి వేడతాయి. అందువల్లనే అన్నంలోంచి భూత కోటి ఉదయించిం దంటుంది గీత.-నాగరాజు బిగ్గరగా నవ్వుతున్నాడు.

చుట్టుప్రక్కల వాళ్ళు అందరూ అతని వేపు తిరిగారు. అతనివేపు అదోలా చూశారు. ఆలోచనలు అలలు అలలుగా సాగిపోతున్న అతని హృదయం వాళ్ళను గమనించ లేదు.

పార్కు ప్రక్కనే ప్రవహిస్తున్న మురుగు కాలువలోంచి గాలి వీచినప్పుడల్లా దుర్గంధం నాసికలను బద్దలుచేస్తూ వస్తూంది.

వాచ్ మెన్ సవినయంగా నాగరాజును వెళ్ళిపొమ్మన్నాడు. నాగరాజు అప్పుడు చుట్టుప్రక్కల కలయచూసాడు. పార్కు యావత్తూ గంభీరమూ నిర్జనమూ అయింది.

వెళ్ళి పొమ్మనేందుకు వినయం ఎందుకని? వెళ్ళి పొమ్మనేందుకు ఇంత బాధ పడతాడన్న మాట. పైనుండి మాటలు వస్తాయని వెళ్ళమంటాడు. నిజంగా వాడికీ ఇష్టమే. వెళ్ళగొట్టి తలుపులు బిగించి, వెచ్చగా డొక్కల్లో చేతులు పెట్టుకుని పడుకుంటాడు. వాడి ఇష్టాన్ని ఇతర్ల మీదకు నెడుతూ, తాను మంచి వాడయినట్లు నటిస్తూ, వాళ్ల చెడ్డతనాన్ని వ్రేలెత్తి చూపుతూ నెరవేర్చుకుంటాడు. నాన్నా అంతే నేమో! సావిత్రిని తన

నేడే చదవండి!

దాసుగారి డిటెక్టివ్ నవలలు

1. కాంతం—కనకం
2. దెయ్యాల దిబ్బ
3. నడిచిపోయిన శవం
4. మరుపురాని మగువ
5. మాయమైన మనిషి

వజ్రపాణి : హత్యా? మరణమా?

శాస్త్రీయమైన నేర పరిశోధన తెలుసుకొన గోరేవారందరూ

ఈ పుస్తకాలు చదవండి.

ఆకర్షణీయమైన ముఖచిత్రాలు.

ఒక్కొదాని వెల 0—8—0. ఏజెంట్లకు 25% కమీషను

వివరాలకు :

జ్యోతి కార్యాలయం

మద్రాసు-17,

దగ్గరకు పంపడం ఇష్టంలేక, జీతం చాలదనీ, అమ్మ జబ్బుతో ఉందనీ సాకులు చూపుతాడు. సావిత్రికి నోరు లేదు, తనకు నాలుక లేదు.

నాగరాజు వాచ్ మెన్ వేపు నిశితంగా చూసి వీధిలో పడ్డాడు. ఒకే ఒక రిక్షాలో, బహుశా భార్యా భర్తలయి ఉంటారు—అసభ్యమైన స్థితిలో వెళుతున్నారు. ఆ దృశ్యం చూసి, అల్లాగే నుంచుండి పోయాడు నాగరాజు.

మానవశవాన్ని చూసి, జీవితాన్ని శంకించి, జిజ్ఞాస పడిపోయి గౌతముడు, బుద్ధుడయ్యాడు. ఆ దృశ్యం ఆయన హృదయాన్ని కంపింప జేసింది. గుర్తుపట్టలేనంత మారాడు, అల్లాంటి దృశ్యాలు ఎందరు చూళ్ళేదని; వాళ్ళంతా కదల్లేదు. మామూలుగానే ఉండి పోయారు. ఆ శక్తి ఎక్కడ ఉంది? దృశ్యంలో లేదు, భావనలో వస్తుంది. సంస్కారం ముందుకు నెడుతుంది. జన్మాంతరపుణ్యం పురికొల్పుతుంది. భర్తృహరి సన్యాసిగా మారిన ఉదంతం చాలా స్వల్పమైంది. అదే ఆయన చూడక పోతే సిద్ధుడు కాలేడు, సుభాషితాలు రాయలేడు. అనామకుడై పోయేవాడు. నాగరాజు కదిలాడు. సుడిగాలికి కాగితాలు ఎగిరిపోయినట్లుగా ఆ ఊపుకు గదిలోకి వచ్చి పడ్డాడు.

గది చేరడంతో ఆలోచనలు నిలిచి పోయాయి!

సావిత్రి అవుపించి, నవ్వుతూ 'బాధపడుతున్నారా? ఎందుకు?' అంటూ అడుగుతున్నట్లు అనిపించిం దతనికి!

కళ్లు గట్టిగా మూసుకున్నాడు! సావిత్రి చీకట్లో కరిగిపోయింది.

## 4

రంగనాథం హాల్లో కూర్చుని ఖర్చులు చూస్తున్నాడు. నిర్మల అతని ప్రక్కన ఉంది. రాధాకృష్ణ పేపరు చదువుతూ దూరంగా కూర్చున్నాడు!

సావిత్రి అక్కడకు వచ్చి, "మీరింకా కాఫీ తాగలేదేం? రండి ఇస్తాను!" అంది.

రాధాకృష్ణ ముఖం మీదనుండి పేపరు అడ్డం తీసి "వస్తున్నాను" అన్నాడు!

"మీ అత్తయ్యకు ఎట్లా ఉంది సావిత్రీ?"

"నిద్ర పోతూందండీ!"

"నీవు లేకపోతే నేను చాలా కష్టపడేవాడిని సావిత్రీ! నిర్మల ఉంది కానీ, సేవాభారం వహించడం అందరి సొత్తూ కాదులే! దాన్ని కొందరు హక్కుపొంది ప్రత్యేకంగా పుడుతుంటారు!" అన్నాడు నవ్వుతూ రంగనాథం! 'ముఖస్తుతి చేయడమూ సామాన్యవిషయం కాదులెండి! అది అందరకూ దొరికేవస్తువు కాదు!' అంటూ గొణిగాడు రాధాకృష్ణ!

రంగనాథం అది విన్నాడో లేదో చెప్పడం కష్టం, కానీ, పద్దుల మీదకు వెళ్ళిన తల తిప్పా లేదు, ఒక్క పలుకు పలకనూ లేదు!

సావిత్రి మౌనంగా లోపలకు నడిచింది. పేపరు తీసుకునే రాధాకృష్ణ ఆమెను వెంబడించాడు.

నిర్మల తల విసురుగా తిప్పుకొంది.

"పశువుల శాలల్లో ఎంత మడ్డివాడయినా ఎంతో సేపు ఉండలేడు! తొందరగా బయటపడి 'బ్రతికిపోయాను! దీనరక్షకా!' అనుకుంటాడు సావిత్రి."

వెళుతున్న దల్లా చిక్కున్న వెనక్కు తలతిప్పి రాధాకృష్ణను చూసి తల వంచుకుంది సావిత్రి!

"మేనరికం గాబట్టి చేసుకోడం జరిగింది సావిత్రీ! లేకుంటే — ఊహూ, ఆ నిర్మలను ఎవడు చేసుకుంటాడులే."

నవ్వుతూ సావిత్రి అతని ముందుకు టిఫిన్ ప్లేటు జరిపింది.

"రాజా ఉత్తరం రాయలేదా సావిత్రీ! నేనూ ఓ ఉత్తరం రాసాను! అందుకు సమాధానం ఇవ్వలేదు. అతను చదువుకునే రోజుల్లో వీరుడు కావాలని మురిసిపోయేవాడతను. ఇప్పు డవన్నీ ఏమయిపోయాయో మరి, తడిచిన అప్పడం మల్లే మెత్తబడి పోయాడు. మనుష్యుల్లో ఇంత పరివర్తనం ఎందుకు వస్తుందో? వాళ్ళు కలలు కలలుగానే ఉంచుకుంటారేమోలే' రాధాకృష్ణ దీర్ఘంగా విశ్వసించి ప్లేటులో చేతులు కడుక్కున్నాడు.

సావిత్రి అతని ముందుకు కాఫీ కప్పు జరిపింది. దానిని అందుకుని రాధాకృష్ణ వెళ్ళిపోయాడు.

"ఏమయింది? ఎందుకోసం వాళ్ళను తిడుతున్నాడు? ఏం పొందేందుకు ఇలా దగ్గిరకు జరుగుతున్నాడు?" అనుకుంది సావిత్రి, రాధాకృష్ణ వెళుతున్న వేపు చూస్తూ!

ప్రొద్దు తిరిగి పోయింది; సంజె వెలుగులు పలచబడి కరగి పచ్చటి ఆకుల మీదినుండి జారుతున్నాయి. సావిత్రి వంటింటి కిటికీదగ్గిర నిలబడి దొడ్డిలోకి చూస్తూంది.

వంటామె వచ్చి, "ఇక్కడ ఉన్నా రామ్మా! మీకోసం ఇల్లంతా వెదకి వచ్చాను. మరి చెప్పండి ఏం చేయమంటారో?" అంది.

ఉలిక్కిపడింది సావిత్రి! వెనక్కు తిరిగింది. తదేకంగా చూట్టంవల్ల కండ్ల నిండా నీళ్ళు గిర్రున తిరిగాయి. కండ్లు తపతప లాడిస్తూ "మామూలుగానే చెయ్యి అవ్వా! మామయ్యకు కాసిని వడియాలు వేయించండి" అంది.

"అల్లాగేనమ్మా బియ్యమూ,వడియాలు ఇచ్చి పోమ్మా" అంటూ ముసలామె స్నానం చేసేందుకు బావిదగ్గిరకు వెళ్ళింది.

రంగనాథానికి చాలా ఆచారం ఉంది. రేపు మాపులు స్నానం చేయందే వంట వండితే ఆయన తినడు. దినమ్మా పూజ చేసేందుకు సంస్కృతం చదివే అబ్బాయి వచ్చి పూజ చేస్తున్నా, ఆయనా, పూజ ముగించి మరీ భోంచేసేవాడు. గెజిటెడ్ ఆఫీసరు అయిన తరువాత ఆయన భక్తి బాగా ముదరిపోయిం దంటారు.

సావిత్రి సామాను వంటామెకు అప్పగించి హాల్లోకి వచ్చేసింది.

నిర్మల హాల్లో కూర్చుని ఏదో పుస్తకం చదువుతూంది. ఈనడుమ వస్తూండే అపరాధ పరిశోధక సాహిత్యమంతా ఓపిగ్గా నిర్మల చదువుతుంది. రాత్రిళ్ళు అప్పుడప్పుడు 'దొంగలూ-హంతకులూ' అంటూ గల్లంతు చేస్తూంది. "అంతదీక్షగా ఆ పుస్తకాలు చదవకపోతే ఏం? రాత్రిళ్ళు

గావుకేక లెయ్యకుంటే ఏం?’ అనుకుంది సావిత్రి ఆమెను చూస్తూ!

నిర్మల సావిత్రిని గమనించ లేదు. ఇద్దరూ మౌనంగా ఉండిపోయారు.

గోడ గడియారం పదకొండు గంటలు కొడుతూంది. చిటికెలతో ఆవలింతలను చెదరకొడుతూ, ఓ యింత వక్కపొడి నోట్లో పోసుకున్నాడు రాధాకృష్ణ! పక్కనే నిర్మల పడుకుని నిద్రపోతూంది. రెండు నిముషాలు పరకాయించి ఆమె ముఖంలోకి చూసి దీపం ఆర్పి దుప్పటి లాక్కున్నాడు గడ్డాం క్రిందకు! చీకట్లో కండ్లు తెరచుకుని చూస్తూ, పడుకున్న తరువాత తేలిపోయిన నిద్రకోసం ఎదురు చూస్తున్నాడు రాధాకృష్ణ!

హఠాత్తుగా క్రిందనుండి—బహుశా సావిత్రి కేకలు వినిపిస్తున్నాయి. ఆమె డిటెక్టివ్ సాహిత్యం చదువుతూంది లెమ్మని చిరునవ్వు నవ్వుకున్నాడు రాధాకృష్ణ!

డిటెక్టివ్ కథలు చదివి రాత్రిళ్ళు కలవరం పాడిన అరుపులు కావవి; సిగ్గుతో ఎవళ్ళున్నా వింటారన్న అభిమానంతో ప్రాధేయపడుతూన్న జాలిపలుకులు అవి.

ఆకు చెప్పులు తొడుక్కుని రాధాకృష్ణ మెట్లు దిగుతున్నాడు. హాల్లో లైట్లు వెలుగుతున్నాయి.

పైనుండీ, క్రింది దృశ్యం చూసి ప్రాన్పడి పోయాడు. రంగనాథం చేతుల్లో సావిత్రి గింజుకుంటుంది. తలరేగిపోయి, పమిట చెదరిపోయి భీభత్సంగా అవుపిస్తూంది సావిత్రి.


విడుదలైనవి !

## దాసు రచనలు

## 1. సాలెగూడు 2. పులిగోరు 3. సుడిగుండం

ఇంతవరకూ కనీ వినీ ఎరుగని అద్భుత సంఘటనలతో, అపూర్వమైన సన్నివేశాలతో, చిత్ర విచిత్రమైన కల్పనలతో వెలువడిన ఈ గ్రంథాలను నేడే చదవండి.

ముచ్చటైన త్రివర్ణ ముఖచిత్రాలు

ఒక్కొక్కదాని వెల 0—8—0

ఏజెంట్లకు 35% కమీషను.

## జ్యోతి కార్యాలయం

మద్రాసు-17.

రాధాకృష్ణకు ఏమి చేయాల్సిందీ తోచలేదు. రెండునిముషాలకు తెప్పరిల్లి, 'ఏమయింది మామయ్యా' అన్నాడు.

రంగనాథం గాభరాతో వెనక్కు గెంతాడు. తప్పించుక వెళ్లిన ఎలుక బొరియలోకి క్రోధంతో చూస్తూ, నిస్స హాయంగా నోరు తెరుచుకున్న పిల్లిలా, నుంచున్నాడు రంగనాథం. దుఃఖావమానాలతో కుప్ప కూలిపోయిన సావిత్రి క్రింద పడిపోయింది.

"ఏమయింది?" గాభరాగా అరిచాడు రాధాకృష్ణ!

"ఏమో తెలీదు నాయనా! హఠాత్తుగా నిర్మల కేకలు వేసింది. దినమ్మా జరిగేది లెమ్మని సరిపుచ్చుకోలేక లేపి భయం తీరుద్దామని వెళ్ళాను." చీలిన కంఠం లోంచి ముక్కల క్రింద పగిలి సమాధానం వచ్చిపడింది.

"నిర్మల మేడమీదిగదిలో పడుకుందే."

"ఓ మరచిపోయాను; నిర్మలేమో అనుకున్నాను. అయితే; సావిత్రే భయంలేదు లెమ్మా" అంటూ రంగనాథం బిరబిరా వెళ్ళిపోయాడు.

రాధాకృష్ణ మెట్లు దిగి వచ్చాడు.

"ఏమయింది సావిత్రీ."

"ఏం కాలేదు" అంటూ వంచిన తల ఎత్తకుండా గదిలోకి పరువెత్తి తలుపులు బిగించుకుం దామె.

అర్ధరాత్రిలో పైశాచిక ప్రవృత్తులు విజృంభిస్తాయన్న సత్యానికి సాక్షీభూతముగా ఒక్క రాధాకృష్ణ మాత్రమే ఉన్నాడు.

రాధాకృష్ణ నిట్టూర్పు విడిచి మేడ మీదకు వెళ్ళిపోయాడు. రంగనాథం చేతుల్లో భయవిహ్వలరైు నేల కూలిన సావిత్రి అతని కండ్లముందు బెదిరిపోలేదు. గదిలో లైటు వేసుకుని కిటికీలోంచి అవుపడే నీలాకాశపు ముక్కను చూస్తూ కూర్చుండి పోయాడు అతను.

## 5

"ఏం రాజూ! అకస్మాత్తుగా వచ్చేవావు?"

"ఊఁ"

నాగరాజు సరాసరి సావిత్రి గదిలోకి వెళ్ళిపోయాడు. ముక్తసరిసమాధానంవల్ల రంగనాథం ఆశ్చర్యంతో చూస్తూండి పోయాడు.

కిటికీ రెక్కలు తెరుచుకుని చూస్తున్న దల్లా, అడుగుల చప్పుళ్లకు త్రుళ్లిపడి వెనక్కు తిరిగి నాగరాజును చూసి నిశ్చలంగా కిటికీరెక్కలు వేసి ఎదురుగుండా వచ్చింది సావిత్రి.

చేతిలో క్రేలాడుతున్న సూట్ కేసును తీసుకుని 'అనుకోకుండా వచ్చారే' అంది సావిత్రి.

"అనుకుని ఏమీ చేయలేక పోతున్నాను సావిత్రీ. అందువల్ల అనుకోకుండా చేద్దామని ఆశ కలుగుతూంది" సావిత్రి సన్నగా నవ్వింది. నాగరాజు నిర్వికారంగా ఆమె ముఖంలోకి చూస్తూండి పోయాడు.

ఏమేమిటో అతని ముందు ఏకరూ పెట్టాలన్న ప్రయత్నం అణచుకుంటున్నట్లు ఆమె ముఖంలోకి క్షణం సేపు ఎవళ్లు చూసినా చట్టున గుర్తింప గలరు.

బహుశా కదిలించి వదలి పెడితే, కూను తెల్తిన తరువాత ప్రవాహం మళ్లీ పూర్తిగా బయటపడవేసేది సావిత్రి. కానీ నాగరాజు ఎందువల్లనో మౌనం వహించాడే కానీ, "నీ వెల్లా వుంటు న్నావు సావిత్రీ! నాకట్టుకు నేను కసాయి గిడ్డంగిలో మేకపిల్ల లా బెంబేలెత్తి పోతున్నాను." అంటూ ఊపి వదలి పెడితే చాలు. సావిత్రి సర్వమూనిస్సంకో చంగా అతని ముందు పడవేసేది.

ఉభయులూ మౌనంతో, ఆత్మీయ తాను భూతులకు దూరంగా, అంతర్యంలో క్వేషించుకునే వాళ్ల మళ్లే పైకి "బావు న్నారు కదూ?" "ఆం వున్నాను!" రెండు మాటలతో మాట్లాడుకోవాల్సిన విషయం ముగించి పైన తోచక దిక్కులు పరకాయించ సాగారు.

రెండు సెలయేళ్లు సంగమించినప్పుడు ఎంత మధుర గానం బయట పడుతుందో చూడని వాళ్లకు ఎట్లా తెలుస్తుంది? చెంగున ఎగిరే తరంగ హస్తాలతో అప్యా యంగా సమైక్యమై ఏమేమో గుస గుస లతో హృదయాలు తెరుచుకుంటాయి. సబ్ద స్థాణువులన్నీ దూరంగా ఆగిపోవు. వాళ్ళిద్దరూ మాత్రం మౌనంలో పడి పోయారు.

" నీ వెంత సేపయిందన్నయ్యా వచ్చి" అంటూ నిర్మల అక్కడకు వచ్చింది.

"ఇప్పుడే వస్తున్నాను. రెండునెల్లు శెలవు గీచి వచ్చేసాను. అక్కడ ఉండ లేక పోయాను నిర్మలా."

"ఎట్లా ఉండగలవులే అన్నయ్యా. బలీయమైన ఆకర్షణా సూత్రాలు ఇక్క డొక కర్ణధారి, పురిపెట్టుతూ లాగు తూంటేను? ఈమె గారి పనీ అంతబాగా లేదులే! ఇదో ఇల్లాగే శిల్పం మళ్లే గంభీ రంగా ఉండేది. మానవత్వపు సౌమ్యమే అదృశ్యం అయిం దామెలో!" అంటూ నిర్మల గలగలా నవ్వింది.

ఆ నవ్వు వాళ్ళ కందరకూ ఆహ్లాదం కలిగించింది. అంతకుముందు గూడు కట్టు కున్న శ్మశాన గంభీరం చెదరిపోయినట్ల యింది.

"ఏం వదినా? కాస్త కాఫీ తెచ్చి ఇవ్వరాదూ? నీ కోసం ఉద్యోగాన్ని వదులుకునిపరుగెత్తుక వచ్చాడేఅన్నయ్య"

"నా కోసమేనా నిర్మలా?"

"మరెవళ్ళ కోసం?"

"అదే తెలుసుకోవాల్సిన రహస్యం" అంటూ నవ్వి వెళ్ళిపోయింది సావిత్రి!

నిర్మలకు చప్పున అర్థంగాక నాగ రాజు ముఖంలోకి చూసింది. రెండు నిము షాలు ఆగి పకపకా నవ్వి—

"వదినె ఎట్లా అయినా భలే అసాధ్యు రాలన్నయ్యా. చూడు ఎంత ఘాటుగా వదలిపెట్టిందో. మనమిద్దరమూ నోరు మూసుకున్నాం." అంది.

నాగరాజు అక్కడినుండి లేచి, అంతకుముందు సావిత్రి మూసివేసిన కిటికీ రెక్కలు తెరచాడు. పిట్టగోడ మీద రాధాకృష్ణ నవ్వుతూ " ఎప్పుడు వచ్చా వోయ్." అన్నాడు—"ఇప్పుడే."

"వస్తున్నా." అంటూ రాధాకృష్ణ గబగబా దిగి వచ్చాడు.

"భలే వాడివి బావా. నీలాంటి పొలం కాపు ఉంటే ఆ పొలంలో మట్టిగూడా

దక్కదనుకో. ప్రక్క పొలాల వాళ్ళు మట్టి త్రవ్వి వాళ్ల పొలాల్లో చల్లుకుని నీకు గుంతలు అప్పగిస్తారు."

నాగరాజు అతని వేపు ఆశ్చర్యంతో చూసాడు. సావిత్రి కాఫీ కప్పుతో ప్రవేశించి, "కరాయిసొత్తు బెల్లంలామి గ దలచుకుంటే క్షేత్ర స్వామి ఎంత గొప్ప వాడయినా నిరుపయోగం అన్నయ్యా. పొరుగు మంచి తనకూ మంచిదనుకుంటే సరిపోయె. లేకుంటే ఎవళ్లనూ ఏమి చేయ డానికీ వీలుపడదు." అంది. రాధాకృష్ణ పాలి పోయిన ముఖాన్ని సావిత్రి వేపుకు తిప్పి "అది నిజమే సావిత్రీ. దత్తుడు లేని ఇల్లు, రక్షకుడు లేని చేలు సమాన మంటారే." అన్నాడు.

టీ టేబులు నాగరాజుముందుకు జరిపి దానిమీద కాఫీ పెడుతూ "మీకూ కాఫీ తెస్తాను." అంటూ సావిత్రి వెళ్లిపో యింది.

రాధాకృష్ణ ఆమె వెళుతున్న వేపు చూసి నిట్టూర్చాడు. రెండు నిముషాలు ఆగి "మరి విశేషాలు చెప్పవోయ్ రాజూ" లేని సంతోషం తెచ్చుకుంటూ అన్నాడు.

నిర్మల మౌనంగా అతన్ని కనిపెట్టు తూంది. సావిత్రి అన్నమాటతో అతని ముఖం అంతగా ఎందుకు తెల్లబడిందో అర్థం కాలేదు.

సావిత్రి కాఫీ తెచ్చి అతని చేతుల్లో పెట్టింది. నాగరాజు, ఇలా హఠా త్తుగా వచ్చి పడి, తమ అమూల్యకాలం ఎందుకు హరించేస్తున్నాడో తెలీక బాధ పడుతున్నాడు.

"కాఫీ కూడా ఎందుకు చల్లార పెట్టుకుంటావు అన్నయ్యా" అంది నిర్మల విశితంగా సావిత్రి ముఖంలోకి చూస్తూ.

సావిత్రి తల వంచుకుని ఆమె చూపు లకు అందనట్లు అప్పుకుంది.

"చల్లారి పోయిన కాఫీ ఎట్లా తాగు తావు అన్నయ్యా" అంటూ మళ్ళీ హెచ్చ రించింది నిర్మల!

"ఊఁ తాగుతున్నాను." నాగరాజు కప్పు నోటిదగ్గిర పెట్టుకున్నాడు.

నిర్మల రాధాకృష్ణ వేపు సాభిప్రాయ ముగా చూసి వెళ్ళిపోయింది. నాగరాజు కప్పు క్రింద ఉంచి, "అమ్మ పడక ఎక్కడ వేశారో పద నిర్మలా! వెళ్ళి చూద్దాం" అన్నాడు.

వాళ్లిద్దరూ వెళ్ళిపోయిన తరువాత, "ఓ మాట అడగాలనుకున్నాను సావిత్రీ. నిజం చెబుతావా?" అంటూ అడిగాడు రాధాకృష్ణ!

సావిత్రి తల త్రిప్పి అతని వేపు చూస్తూ, "అడగండి" అంది.

"మామయ్య విషయం..." రాధాకృష్ణ సగంలో ఆగిపోయి కండ్లతో అడగ దల్చుకున్న విషయం చెబుతూ కూర్చు న్నాడు.

సావిత్రి ముఖం కాగితం మల్లే తెల్ల బడింది. స్ఫుటంగా ద్యోతక మవుతున్న దుఃఖచ్ఛాయలు అణచుకుంటూ, "మీ రొక్కరే సాక్ష్యం ఉన్నారు. అంతరిక్షాన వాళ్ళంతా కండ్లు పెట్టుకుని చూస్తున్న వాళ్ళను గురించి భయం లేదు. ఎందు వల్లనో మీకు తెలుసు. దయచేసి మీరా విషయం మరచిపోండి. ఏమీ కానట్టు గానే ప్రవర్తించండి. అరటాకుల్లాంటి

జీవితం. ముల్లులాంటి వస్తువులు మీదపడ్డా ఇది వెళ్ళి దాన్ని అంటుకున్నా ఫలితం దీనికే చెందాల్సి ఉంది. అందుచేత మీరు మరచిపోయి చెల్లెలు మానం కాపాడండి అన్నయ్యా" అంటూ సావిత్రి కండ్లు తుడుచుకుంది. చెక్కిళ్ళమీద కన్నీళ్లు తామరాకు మీద నీటిబిందువుల్లా సన్నగా జారాయి.

"వదినా, అన్నయ్య పిలుస్తున్నాడు" అంటూ నిర్మల గబగబా గదిలోకి వచ్చింది.

సావిత్రి దుఃఖమలినమైన ముఖం ఎంత దాచుకున్నా, నిర్మల కండ్లలో మాత్రం పడకుండా ఉండలేదు.

కోపంతో కండ్లు తిప్పుతూ "వాడు కేకలేస్తున్నాడు నీ ఇష్టం" అంటూ నిర్మల వెళ్ళిపోయింది.

"సావిత్రీ"

సావిత్రి తల, ఉదయ కిరణాలకు ప్రొద్దు తిరుగుడు పూవు తల ఎత్తినట్లుగా ఎత్తింది.

"నావల్ల నీ కెప్పుడూ భయం ఉండదు సావిత్రీ! నన్ను గూర్చి శంకించి భయపడకు! నిరపాయమైనతావని అనుకో సావిత్రీ, వెళుతున్నాను" అంటూ రాధాకృష్ణ అడుగు ముందుకు వేసాడు.

అద్దం ముందు సావిత్రి నుంచుని ముఖమ్మీది చారికలు బాగా తుడుచుకుని రాజును వెదుక్కుంటూ వెళ్ళింది.

"పిలిచారా?"

"ఊఁహూఁ"

క్షణం సేపు నిర్ఘాంత పడిపోయింది సావిత్రి.

# 6

రంగనాథం ఫైల్సు ముందేసుకుని సంతకాలు చేస్తున్నాడు. పుష్పకవిమానం మల్లే ఎంతచేసినా అవి తరగడం లేదు.

ఎదురుగా నాగరాజు కూర్చుని ఏదో పుస్తకం చదువుతున్నాడు. రంగనాథం తల ఎత్తి అతనివేపు క్షణం చూసి తల వంచుకున్నాడు. అతని మనస్సు చేస్తున్న పనిలో లగ్నం కాలేదు. నాగరాజును చూసినప్పుడు అతని హృదయం విలవిల్లాడి పోతూంది.

ఎవరో తరుముతున్నట్లు గాడిదలు తమ డెక్కల చప్పుళ్లకు హడలిపోయి పిచ్చిగా పరువెత్తుతాయి. కొందరు మనుష్యులూ అంతే. తమ చిత్తశుద్ధి హీనతకు ఎవళ్ళో నవ్వుతున్నారని, వ్రేలెత్తి చూపుతున్నారనీ భయపడిపోతారు. అగ్నికణం లేక పొగ లేనట్లు, ఏదో కాస్త కశ్మలం సంపాదించుకుని, దానిగురించి పిరికితనముగా ఆలోచించి, గుండెలనిండా తుపానులు రేపుకుంటారు. రంగనాథం ఆ తెగలో ఒకడు.

దానికి తగ్గట్లు నాగరాజు హఠాత్తుగా రెండునెల్లు సెలవు గీచి పరుగెత్తుకొచ్చాడు. ఏమీ లేక పోతే రాజెందుకు సుడిగాలి మల్లే వచ్చి పడతాడు? ఆ ఉన్న దేమిటో తనకు తెలుసు! నాగరాజుకుఅది తెలుసునో తెలీదో తనకు తెలీదు.

అంతకు ముందు చండశాసను డయిన రంగనాధం సాధువై పోయాడు. కడకు తిన్నగా నాగరాజుతో మాటాడేందుకూ సాహసం లేకపోయిందతనికి. అక్కడ కూర్చున్న కొద్దీ మెదడు వేడెక్కి పోయి

నల్లమందు తిన్నవాడికి మల్లే నిషా, మొద్దుతనం వ్యాపిస్తున్నాయి. ఎర్ర అట్టలవీ, పచ్చవీ ఫైళ్లు దూరంగా నెట్టి కండ్లు మూసుకున్నాడు అతను.

ఏదో భయంకర దృశ్యాలు గోచరించాయి. పగటి వేళ కండ్లు మూసుకున్నా ఒకనాటి మధురమైన సన్నివేశం, భయంకరమై వేయి నాగుబాములు కోరలు అప్పళిస్తూ, ఛంగున పైకి లంఘిస్తున్నట్లుగా అవుపడింది.

రంగనాథం పండ్లు బిగబట్టి కండ్లు తెరిచాడు! ముఖం చెమట బిందువులతో తడిసి వికృతమై పోయింది.

సరిగ్గా అప్పుడే నిర్మల అక్కడకు వచ్చి, "మీకేమయింది నాన్నా?" అంటూ అరిచింది.

నాగరాజు చేతిలో పుస్తకం జారింది. నిర్మల గాభారాతో తండ్రి భుజాన్ని కదలిస్తూ "ఏం నాన్నా?" అంది.

"ఏం లేదమ్మా!" అంటూ రంగనాథం కుర్చీలోనుంచి పైకి లేచి పచార్లుచేయడం మొదలెట్టాడు.

రెండు మూడు నిముషాల సేపు అతన్ని చూసి నిర్మల తన పని చక్కబెట్టుకుని వెళ్లిపోయింది.

రాధాకృష్ణ పెరటిలోంచి నవ్వుతూ ఎదురయ్యాడు. తల తిప్పుకుంది.

ప్రశాంతమయిన ముఖంమీద కౌతుక ముద్ర తాలూకు ఛాయ అంతా సావిత్రి ముఖంమీద ఉండడం గమనించిన నిర్మల, తన ముఖం నీళ్ల కాగులా నల్లగా మాడిపోవడం గమనించుకో లేదు.

"ఒక్క ద్రౌపది అందంతో కురుక్షేత్ర సంగ్రామం అంత దారుణంగా జరిగింది. ఆమె అందాలకూ చందాలకూ ముగ్ధులు గావడం వల్లనే కురు సంతతి సర్వనాశనమై పోయింది. ఇంత ప్రళయంకరమైన అందం భగవంతుడు స్త్రీలకు ఎందుకు ఇచ్చాడు వదినా?"

"అందం ప్రళయంకలిగించదు వదినా. అంత నింద కది తగదు. స్వార్థం ఏంతేనా చేస్తుంది. చూసిన అందమైన వస్తువల్లా తన విలాసం కోసం కావాలనే మత్తు కండ్లు ఎంతయినా చేయిస్తాయి. వీటికి సాక్ష్యాలు ఎక్కడ బడితే అక్కడ దొరుకుతాయి. స్త్రీల అందాల మీదా, ఆ అందంతో వెఱ్ఱివాళ్లయి పుచ్చకాయలా తలలు నరుక్కున్న మగవాళ్ళ వ్యామోహాల మీదా, కవులు ఎన్నో పురాణాలూ కావ్యాలూ రాసారు. ఇంకా రాస్తూనే ఉన్నారు. ప్రధాన వస్తువు లన్నిటినిండా ఇవే వదినా. మరి అందంలో దోషం ఏముంది? వికారమైన వస్తువుల మధ్య క్షణమేనా ఉండలేమే. జ్ఞానం లేదంటున్న పశుపక్షుల్లోనే అంతులేని అందం పొదిలిపెట్టాడు భగవంతుడు. వికారమైన వస్తువుల్లో జీవం లేదు; హృదయం పొంగదు; ఊహలు ఉబకవు."

"నేనంత చదువుకో లేదు వదినా."

సావిత్రి మృదువుగా నవ్వింది. అది ఆమె ముఖమ్మీద కలకల్లాడి పోయి, చూస్తున్న నిర్మల హృదయాన్ని గిలగిల్లాడించింది.

"మానవుల విలువలు మరపించి మత్తులో ముంచెత్తుతుందిలే వదినా ఆ అందం. అందువల్లనే అట్లా అయింది.

కల్లుతాగితే నిషా వస్తుంది. నిషా కలిగించే గుణం కల్లులో ఉందిగా. మత్తిల్లి పశువుల్లా ప్రవర్తించిన ఉదంతాలు చూస్తూ, కల్లు తప్పులేదు, ఇదంతా కోరికల తప్పు అంటే న్యాయం లేదు వదినా. కోరికలు చంపుకునేందుకు లోకులు మఠాల్లో ఉంటం లేదు. చుట్టూ భ్రమింప చేసే వస్తువులు పెట్టుకుని నిష్కామంగా ఉంటం అందరకూ చేత గాదులే." అంటూ నిర్మల విసురుగా వెళ్ళిపోయింది.

సావిత్రి భారంగా నిట్టూర్చింది.

రంగనాథం నిర్మలను పిలుస్తూ అక్కడకు వచ్చి—సావిత్రిని చూసి పలకకుండా వెళ్ళిపొయ్యాడు.

"అమాయకం ఒక్కొక్కప్పుడు దెబ్బతిన్నా, అమానుషంగా ఘాటుగా మరొకప్పుడు దెబ్బతీస్తుంది సావిత్రీ. దాన్ని గురించి ఎందుకంత దిగాలు పడిపోతావ్. నిర్మల ఇంత పండితురాలని ఇంతకుముందు తెలుసుకోలేక పోయాను" అంటూ మేడమీదనుండి రాధాకృష్ణ నవ్వాడు.

సావిత్రి ఉలిక్కిపడి తల ఎత్తింది.

"మన ఇద్దరి అంతరాలు సరిపోవు. మీరు ఆకాశ వీధుల్లో ఉన్నారు. నేను పాతాళానికి క్రుంగి పోతున్నాను. ఇవాళ నేను ఎవళ్ళ మీద అప్రయత్నంగా, దెబ్బతీసినా ఫలితం నేనూ అనుభవిస్తున్నాను."

"దగ్గిరకు రావాలన్నా రానివ్వవు. చుట్టు ముండ్లకంచె బలంగా వేసి ఉంది."

"చిలిపి కండ్లు పడితే చెట్లుగూడా దక్కవు. కోతులకు లాంటి ఉద్రేకం తగదు." అంటూ సావిత్రి లోపలకు వెళ్ళిపోయింది.


## అత్యుత్తమ శాస్త్రీయ గ్రంధాలకు సామాన్యులకు కూడా అర్థమయ్యే తెనిగింపు.

| | | | |
|---|---|---|---|
| 1. | సిగ్గు | హేవలాక్ ఎల్లీస్ | రూ. 1—0—0 |
| 2. | ఋతుధర్మాలు | ... | రూ. 1—0—0 |
| * 3. | లైంగిక విజ్ఞానం | ... | రూ. 1—0—0 |
| * 4. | ప్రణయకళ | ... | రూ. 1—0—0 |
| 5. | స్వరతి | ... | రూ. 1—0—0 |
| 6. | గర్భనిరోధం (సచిత్రం) | | రూ. 0—8—0 |

పుస్తకాల ఖరీదుకు రూ. 0-8-0 అధికంగా పంపిన వారికి, రిజిష్టర్డు పోస్టులో పంపబడుతవి. * ఈ గుర్తులున్న పుస్తకాలు లేవు.

## అభిసారిక కార్యాలయం,

4, బాలుమొదలి వీధి, మద్రాసు, 17.

పూజచేస్తున్న అబ్బాయి కంఠం మధురంగా వినిపిస్తోంది. మంత్రాలు సంగీతమ్మల్లే కదలిస్తున్నాయి. సావిత్రి విగ్రహాల ముందు నుంచుని కండ్లు మూసుకుంది.

"ఎవళ్లు తప్పుచేస్తున్నారో, కడకు నేను చేస్తున్నా తెలుసుకోలేనుతండ్రీ! నన్నెక్కడకు ఈడ్చుక పోతున్నారో ఊహించుకోలేను; తీరా చేరిన తరువాత, హర్షమో, దుఃఖ వివశమో నా ముఖం మీద విసరివేస్తావు. అప్పుడే నేను తెలుసుకో గలిగేది." అంటూ గొణిగిందామె.

పూజమాని ఆ అబ్బాయి వింతగా ఆమె వేపు చూసాడు. అతని కండ్లలో మైకం అప్పుడే కండ్లు తెరచిన సావిత్రి పోల్చుకుంది.

"హుఁ, ఎందుకలా దాగుడు మూతలాట లాడిస్తున్నావో నీకే తెలుసు." అనుకుంటూ గదిలోకి పోయింది.

"నాన్న ఎందుకలా అయిపోతున్నాడో చెప్పగలవా సావిత్రీ?"

అంటూ నాగరాజు ఆమె కండ్లల్లోకి చూశాడు. రెండు నిముషాలు ఆగి సావిత్రి అంది, "ఊహుఁ నా కేమీ తెలీదు."

"సరిగా ఉంటం లేదు సావిత్రీ. ఆయనకు వయస్సు మళ్లినా ఉత్సాహం ఉండేది. ఇప్పుడవి ఎక్కడకు ఎగిరిపోయాయో తెలీదు. కప్పను మింగినపాములా మత్తుగా ఉన్నాడు,"

"అత్తయ్య దిగులు పట్టుకుందేమో."

"ఊహుఁ, అయినా ఆమె జబ్బు ఇవాళ వచ్చిందేమీ కాదు. రెండునెల్లు జీతం లేకుండా శెలవు పంపివస్తే "పోనీలే రాజూ" అంటూ సరిపుచ్చుకున్నాడు. నాకు అర్థం గాలేదు, ఎంతో పోరాటాన్ని ఊహించి వస్తే ఆశాభంగం అయింది" అంటూ నాగరాజు పక పకా నవ్వాడు.

సావిత్రి గంభీరంతో, అతనితో నవ్వలేక పోయింది. గత ఉదంతాలతో మనస్సు బహుశానిండుకుపోయిఉంటుంది. నాగరాజు, ఆమె గంభీర వదనం చూస్తూ కూర్చున్నాడు. సావిత్రి "భోజనం చేద్దురుగాని లేవండి." అంటూ వెళ్ళింది.

"నీకు అన్నం పెట్టాను వస్తావా అన్నయ్యా."

"వస్తున్నాను." అని నాగరాజు ఆశ్చర్యంతో బయటకు వచ్చాడు.

"బావ రాడా నిర్మలా?" అంటూ నాగరాజు పీటమీద కూర్చున్నాడు.

"ఆయనకు నేను పెడితే సయించడము లేదు."

"అంతే." నోరింత చేసుకుని చూసాడు నాగరాజు.

"ఏం లేదు. కొందరకు కొన్ని వస్తువుల మీద కొంత కాలానికి మోజు పోతుంది."

"అయితే ఎవళ్ళు పెడతారు?"

"వదిన ఉందిగా...—" నిర్మల ఆగిపోయింది సావిత్రి రాకను గమనించి.

నాగరాజు సావిత్రి వేపు చూసి నిట్టూర్చాడు.

సావిత్రి సన్నగా నవ్వుతూ, "అప్పుడే పని అందుకున్నావ్ వదినా. ఎంతో మంచిదానివి." అంది.

"మంచివాళ్ళు కొట్టబట్టే ఒక్కొక్క విలువగల్ల వస్తువూ లూటీ అయిపోతున్నా చూస్తున్నాను."

"ఏమంటున్నావు నిర్మలా?" నాగరాజు నిర్మల వేపు చూశాడు.

"నిజమే చెబుతున్నాను అన్నయ్యా! మగవాడి కండ్లు కన్నా ఎక్కువే చూడగలవు ఆడాళ్ల నేత్రాలు. అందువల్ల వాళ్ళ కండ్లు కప్పడం కష్టం!"

సావిత్రి నిర్వికారంగా నుంచుంది. రంగనాథం పూజముగించి అక్కడ పరచి ఉన్న పీటమీద కూర్చున్నాడు.

"నీవు చాలా తొందరదానివి నిర్మలా! నిదానం అన్నిటికన్నా మంచిది! నిగ్రహించుకున్నందువల్ల ..." అంటూ రంగనాథం సావిత్రి వేపుకు తిరిగి వాక్యం పూర్తిచేయలేక పోయాడు!

సావిత్రి, తలవంచి వెళ్ళిపోయింది.

"నీకేమి తెలుసునాన్నా! చాలానాళ్ల నుండి పొగరాజు తున్నట్లు నాకు అర్థం అవుతూంది. ఎప్పుడు మండుతుందో మట్టుకు చెప్పలేను! ఆడవాళ్ల హృదయాలు ఆడవాళ్లకే తెలుస్తాయి!"

నాగరాజు కండ్లు మూసుకున్నాడు.

"పొరబాటు నిర్మలా!" అన్నాడు రంగనాథం!

"హూః అమాయకులు!"

"ఎవరు అమాయకులో, ఎవరు మాయకులో భగవంతుడికి తెలుసు! నీకేం తెలుసు నిర్మలా? నీవు తీక్ష్ణంగా పోల్చుకొనలేక తూలనాడుతున్నావు! అనిష్టం ఉంది. ఉరుకుందా" అంటూ రంగనాథం మనస్సులో అనుకున్నాడే కానీ బయటకు అనలేక పోయాడు.

"కలుపుకోండినాన్నా నెయ్యివేస్తాను."

వాళ్లు భోజనం చేయడంలో నిమగ్నమయ్యారు!

## 7

"ఇప్పుడెక్కడకు వెళుతున్నారు?"

"చెప్పలేను. వెళ్లాలని లేదు. ఉండేందుకు బుద్ధి పుట్టడం లేదు." అంటూ నాగరాజు వీథిలో పడ్డాడు.

సావిత్రి ఒక నిట్టూర్పు విడిచిపెట్టి, "నిర్మలా! నీ యత్నం ఫలించింది. ఇహ అనుభవించు." అనుకుంది సావిత్రి.

రాధాకృష్ణ పుస్తకంమీద నుండి తల ఎత్తలేదు. సావిత్రి గదిలోకి పోతూంది. నిర్మల బహుశా తల్లి పడకను అంటిపెట్టుకుని ఉంటుంది. ఎక్కడా ఆమె అలికిడి లేదు.

"సావిత్రీ!"

వెళుతున్న సావిత్రి వెనక్కు తిరిగి నుంచుంది.

"దీనికంతా కారణం ఎవరో ఊహించుకోగలవూ? ఎవళ్ల బలహీనంవల్ల జరుగుతుందో ఊహించుకునే ప్రయత్నం చేయలేదనుకుంటాను. కానీ ఇదిమాత్రం భయంకర సన్నివేశంలోకి లాగి వదిలిపెడుతుం దనుకుంటాను. అప్పుడే రంగనాథం తెలుసుకొంటాడు. ఇప్పుడాయన కండ్లు తెరిస్తే ఓ మోస్తరుగా సర్దుకోగలవు.

నీవు ఎందుకు సర్వనాశనం కోసం ఎదురు చూస్తున్నావు సావిత్రీ! అది కావాలనే అనుకుంటున్నావా?" అంటూ రాధాకృష్ణ చేతిలోని పుస్తకం విసరి నేల మీద కొట్టాడు.

సావిత్రి సన్నగా నవ్వి, "నేను కావాలంటే వస్తాయా? ఆగిపొమ్మనిఅంటే ఆగిపోతాయా?" అంది.

"పోనీ ప్రయత్నం ఎందుకు చేయవు. కాస్త నోరు చేసుకుంటే ఫరవాలేదనుకుంటాను."

"ఊహూ, అదీ నమ్మకంలేదు.ఇక్కడ చేరిన మురుగు నీళ్లు ఏదోవిధంగా బయటకు పోవాల్సిందే. నిప్పురవ్వ పడ్డ తావును పట్టుకోడం కష్టం. కొంచెం మంటలు రాసాగితే అప్పుడు వీలుపడుతుంది. మీరు జోస్యం చెప్పిన హానిరాకుండా తప్పుకోడం అంతా జరుగదు ఏమయినా."

"అయితే అందుకు సిద్ధంగాఉన్నావా సావిత్రీ."రాధాకృష్ణ కండ్లతో నవ్వుతూ అడిగాడు.

అంతకుముందు ప్రశాంతంగా ఉన్న ఆమె ముఖం గంభీర మయింది.

"ఛీ. ఇదా నీదురుద్దేశం." అంటూ సావిత్రి గరుడిని వేటును తప్పుకుని పొదల్లోకి లంఘించిన నాగసర్పం మళ్లే పరుగెత్తింది.

రాధాకృష్ణ నిర్విణ్ణుడై పోయి కండ్లు మూసుకుని రెండునిముషాలు అక్కడే కూలబడి పోయాడు.

నౌకరువచ్చి దీపం వెలిగించి పోయాడు. కిటికీలోంచి తదేకంగా చూస్తూ కూర్చుండి పోయాడు రాధాకృష్ణ.

సావిత్రి అక్కడకు గబగబా వచ్చి చేత్తో మృదువుగా నిమురుతూ "నిద్ర పోతున్నావా?" అంది.

ఉలిక్కిపడి కండ్లు సావిత్రి వేపుకు తిప్పి "లేదు." అన్నాడు అతడు.

"అయితే పన్నెండు గంటల బండి ఉత్తరం వెళుతుంది. సిద్ధంగా. అట్లా పోదాం."

రాధాకృష్ణ ఆశ్చర్యంతో ఆమె ముఖంలోకి పరీక్షగా చూసాడు.

"ఇంకా వినోదం కోసం వచ్చావా సావిత్రీ. ఇది ఎంత భయంకరమైన వినోదమో ఆలోచించు."

ఉహూ, అందుకేమీ రాలేదు. నిజం చెబుతున్నాను: నీకిష్టమయితే చెప్పు."

"సావిత్రీ." రాధాకృష్ణ కండ్లు మిలమిలా మెరసి పోయాయి. సన్నగా నవ్వి "అదృష్టవంతుణ్ణి." అంటూ పైకిలేచి గదిలోకి పరుగు తీసాడు.

సావిత్రి అతడు వెళ్లిన వేపు చూసి సన్నగా నవ్వు కొంది.

"ఏం వదినా? అమ్మకు మందు ఇవ్వనేలేదు. నీచేత్తో ఇస్తే త్వరగా నయమవుతుందని ఆమె నమ్మకం." అంది నిర్మల అక్కడకు వచ్చి!

"మరచిపోయాను! పద ఇవాళ ఎట్లా ఇవ్వాలో నీకు నేర్పుతాను. తొరగా నయమయే విధానమూ చెబుతాను." అంటూ సావిత్రి కిలకిలా నవ్వింది.

నిర్మల నిర్ఘాంత పోయి చూస్తూ ఆమెను అనుసరించింది.

నాగరాజు ఊరంతా తిరిగి తిరిగి పది గంటలకు ఇల్లు చేరాడు. అప్పటికే అంత పెద్ద ఇంటిలో గంభీరమూ, నిశ్శబ్దమూ వ్యాపించి సవ్వడి కావడం లేదు.

"నీ వొక్కదానివే మేలుకొని ఉన్నావేం సావిత్రీ!" అంటూ గదిలోకి వచ్చాడు నాగరాజు!

"ఊఁ రండి!" సావిత్రి చేస్తున్న పని ఆపి ప్రఫుల్లమైన ముఖం అతని వేపుకు తిప్పి ఆప్యాయంగా ఆహ్వానించింది.

పదిగంటలప్పుడు బీరువాలు ఎందుకు సర్దుతుందో అతనికి తెలీలేదు. ఎందుకు సవరిస్తున్నావని అతడు అడగనూ లేదు.

"మీరు స్నానం చేస్తారా? లేక కడుక్కోడంతో సరిపెట్టుకుంటారా?"

"స్నానం చేస్తాను సావిత్రీ! దినం మొత్తం మీద చేసిన పాపాలు దినాంతంలో ప్రక్షాళించుకోడం ఎంతేనా అవసరం. నీసాయంతో నేనెప్పుడూ అలా చేద్దామనుకుంటాను. ఎందువల్లనో అలా చేయలేక పోతున్నాను సావిత్రీ! కారణం చెప్పగలవా?" అంటూ నాగరాజు వంచుకున్న సావిత్రి తలను రెండువ్రేళ్లతో పైకి ఎత్తాడు.

ఆమె ముఖం శ్రావణ మాసపు ఆకాశంలా నల్లగా మలినం అయి ఉంది.

రెండునిముషాలు వూరుకుని, "లేవండి! మరి వెళదాం" అంటూ తుండు పంచెలు భుజమ్మీద వేసుకుంది సావిత్రి!


త్వరలో విడుదల

ప్రఖ్యాత డిటెక్టివ్ రచయిత

దాసు రచనలు

కాళరాత్రి

యమపాశం

డొంకలో శవం

ఆ చూకీ తెలియని హత్యలు, అంతుదొరకని దొంగతనాలు, బెదిరించే ఉత్తరాలు, భయంకరమైన సంఘటనలు, ఆకర్షణీయమైన త్రివర్ణ ముఖచిత్రాలతో త్వరలో వెలువడనున్న ఈ పుస్తకాల ఒక్కొక్కదాని ఖరీదు 0—8—0 మాత్రమే!

ఏజెంట్లకు 25% కమీషను.

జ్యోతి కార్యాలయం. మద్రాసు, 17.

ఆమె వెంబడి అతడు నడవ సాగాడు. ముసురుపట్టిన శ్రావణ మాసపు నిశిలో వేడినీళ్ల స్నానం, అతనికి, పోయిన ఉత్సాహాము తెచ్చిపెట్టింది.

"నీకు చెప్పడం మరచిపోయాను సావిత్రీ! శలవు రద్దు చేసుకుంటున్నానని రిక్వెజిషన్ పంపుకున్నాను. నీకు ఇష్టమేగా! మనం వారం పదిరోజుల్లో వెళ్లి పోవాల్సి ఉంటుంది." అంటూ ఆమె ముఖం లోకి చూసాడు నాగరాజు!

పొంగిపోతున్న సంతోషంతో నాగరాజు అడుగులు వేసాడు. క్రుంగిపోతున్న హృదయంతో సావిత్రి అతన్ని వెంబడించింది.

వేడినీళ్లస్నానం, కమ్మటి భోజనంతో, వెచ్చటి శాలువా క్రింద నాగరాజు ఎప్పుడో నిద్ర పోయాడు. బయట వర్షం కొంచెం కొంచెం ఎక్కువవుతూంది.

వాన చినుకులు పడేచప్పుడు మినహా, అంతటా నిశ్శబ్దం తాండవిస్తున్నది. సన్నటి దీపపు, మూగకాంతులు, దిగులుగా సావిత్రిని స్పృశిస్తున్నాయి. సావిత్రి ఒక సారి భర్త కేసి చూసింది. ఆద మరిచి గాఢంగా నిద్రపోతున్నాడు నాగరాజు. ఎందుకో అతని పెదవులు సంచలించాయి. సావిత్రి మనస్సులో, తుపాను చెల రేగింది. భయంతో గజాగజా వణికి పోయింది. రెండుచేతులతోనూ ముఖం కప్పుకొని స్థాణువులా ఉండిపోయింది.

బరువైన అడుగుల చప్పుడులు, క్రమ క్రమముగా దగ్గరవుతున్నాయి. సావిత్రి ఉలిక్కిపడి లేచింది. మెల్లగా తలుపు తెరచి, క్రీనీడలో నిలువ బడింది. చీకట్లో నించి, రాధాకృష్ణ వచ్చి, ఆమె దాపున నిలబడ్డాడు. అతని చేతిలో చిన్న పెట్టె ఉంది.

"అందరూ నిద్రపోతున్నారు సావిత్రీ! ఇక బయలుదేరు" అన్నాడు రాధాకృష్ణ.

సావిత్రి మాట్లాడలేదు. రాధాకృష్ణ ఆమె కేసి పరిశీలనగా చూశాడు.

"లేదు కృష్ణా! నేను నా అభిప్రాయాన్ని మార్చుకొన్నాను. పారిపోవడం, ధీమంతుల లక్షణం కాదు; పిరికివాళ్ల లక్షణం. అదీగాక ఇంతకాలం ఈపుష్పం ఏ మధుప దర్శనంకోసం తల్లడిల్లిందో, ఏ భృంగ సంస్పర్శ కోసం పరవశిల్లిందో అదే ఇప్పుడా పువ్వుకు లభించింది. ఇక ఆపుష్పం, మరొకరిని ఆశ్రయించటం గానీ, కోరటం గానీ, మహాదోష మవుతుంది..." అన్నది సావిత్రి ఒక్కసారి దీర్ఘంగా నిశ్వసించి.

రాధాకృష్ణ నిర్విణ్ను డయినాడు.

★